క్లుప్తంగా

తాడిచర్లలో 'గ్రూప్-4' తొలి పరీక్ష కేంద్రం

మల్హర్ : మండలంలోని తాడిచర్లలో గ్రూప్-4 నిర్వహణ కోసం తొలిసారిగా పరీక్షల కేంద్రం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు మండలంలోని జెడ్పీ స్కూల్‌లో సాధారణ వార్షిక పరీక్షలు మాత్రమే నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా తాజాగా జూలై 1న గ్రూప్-4 పరీక్ష నిర్వహణకు కేంద్రం ఏర్పాటు చేయడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కేంద్రంలో వివిధ జిల్లాల నుంచి 288 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్ష కేంద్రానికి ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాట్లు పూర్తి చేశారు. పోటీ పరీక్షకు సంబంధించి తాడిచర్లలో సెంటర్ ఏర్పాటు చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాడిచెర్ల జెడ్పీ స్కూల్‌లో గ్రూప్-4 పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని హెడ్‌మాస్టర్ కుమారస్వామి తెలిపారు.

బస్సు ఎక్కబోతుండగా జారి పడి ఒకరికి గాయాలు

పరకాల: ఆర్టీసీ బస్సు ఎక్కబోతుండగా కాలుజారి కింద పడడంతో రేగొండ మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన ఐలుమల్లు తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ ఘటన పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా.. ఐలుమల్లు తన స్వగ్రామమైన పోచంపల్లి వెళ్లేందుకు స్థానిక బస్టాండ్‌లో వెంకట్రావుపల్లి బస్సును రన్నింగ్‌లో ఎక్కబోతూ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. దీంతో బస్సు వెనుక టైరు అతడి కాలు మడమ పైనుంచి దూసుకెళ్లింది. తీవ్ర గాయాల పాలైన ఐలుమల్లును ఆర్టీసీ అధికారులు 108 వాహనంలో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చేపల దొంగతనం కేసు నమోదు

మహాముత్తారం : మండలంలోని జీలపల్లి గ్రామానికి చెందిన మహేశ్, సారయ్య, రాజయ్య, నర్సయ్య, పెద్ద రామయ్య, ఎర్రయ్య, స్వామి, దుర్గయ్య, గడ్డయ్య, లింగయ్య, శ్రీశైలంతోపాటు మరికొందరిపై చేపల దొంగతనం కేసు నమోదు చేసినట్లు మహాముత్తారం ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. జీలపల్లి మీపంలోని ఈదుల చెరువులో ఈనెల16న గ్రామానికి చెందిన కొందరు చేపల దొంగతనానికి పాల్పడ్డట్లు కుమ్మరి రాజమౌళి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే పలువురి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దాడికి పాల్పడిన వారిపై..

కాటారం : మండలంలోని మద్దులపల్లిలోని ఓ భూవివాదం సందర్భంగా దాడికి పాల్పడిన ఏడుగురిపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై థామస్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మద్దులపల్లికి చెందిన జనగామ కిష్టయ్య, సమ్మక్క తన కుమారుడు రాజశేఖర్, కూతురు స్వప్నతో కలిసి తమ భూమిలో విత్తనాలు పెడుతున్నారు. ఇదే క్రమంలో బాపు, రాజబాబు, నవీన్, తిమోతీ, అనిల్, మహేశ్, దుర్గమ్మ అక్కడకు చేరుకొని వాగ్వివాదానికి దిగారు. కర్రలతో కిష్టయ్య, సమ్మక్క, రాజశేఖర్, స్వప్నలపై దాడికి పాల్పడగా సమ్మక్క, రాజశేఖర్ తీవ్ర గాయాల పాలైనట్లు ఎస్సై తెలిపారు. కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ప్రసవానికి ప్రభుత్వ ఆస్పత్రికే వెళ్లాలి



వెంకటాపురం(ఎం): గర్భిణులు ప్రసవానికి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని నల్లగుంట సర్పంచ్ మందల సుచరిత అన్నారు. మండలంలోని నల్లగుంట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించగా సర్పంచ్ సుచరిత ముఖ్య అతిథిగా హాజరై. మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ సురక్షితంగా అయ్యేందుకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, ఏఎన్ఎం అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, కమల, రూప, అంజలి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

వెంకటపురం(కె): మండలంలోని బడి ఈడు పిల్లలను పనిలో పెట్టకుండా బడిలో చేర్పించాలని కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అనుమంత్ అన్నారు. మండలంలోని గొత్తికోయ బెస్తగూడెంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు, వారి తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కల్పించారు. చదువుతోనే గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ చంద్రకళ, ఏఎన్ఎం సత్య నాగమణి, విమల, వార్డు సభ్యులు కృష్ణ, కుమారి, స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు నరేష్, ఇందిర, ప్రశాంత్, పద్మ పాల్గొన్నారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి

● రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి



భూపాలపల్లి రూరల్ : ప్రజలతో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి, నాయకులు

భూపాలపల్లి రూరల్ : బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతోందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రాంనగర్‌లో 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీర్తిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటికి తిరుగుతూ కేంద్రం అమలు చేస్తున్న పథకాలను, పేదలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. కాలనీలో 100 కుటుంబాలను కలిసి కరపత్రాలు పంచి, డోర్ స్టిక్కర్లు అంటించారు. పలువురి మొబైల్ నుంచి 9090902024 నంబర్‌కి మిస్ కాల్ ఇప్పించి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించారు. బీఆర్ఎస్ అవినీతి అక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలకూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని తెలిపారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 30 వరకు ప్రతిరోజు బూత్ పరిధిలో 100 కుటుంబాలను కలిసి కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్లలో సాధించిన ప్రగతిని వివరిస్తున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి కేవలం బీజేపీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కరివేద మనోహర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, బట్టు రవి, తుమ్మేట్టి రాంరెడ్డి, మండల రఘునాథ్ రెడ్డి, పట్టెం తిరుపతి, శ్రీనివాస్, నాంపల్లి కుమార్, పద్మ, తదితరులు పాల్గొన్నారు

మొగుళ్లపల్లి : బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటికి బీజేపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్‌రెడ్డి, నాయకులు బండారి నిర్మల, భుజంగరావు, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు లోను కావద్దు



విద్యార్థిని అభినందిస్తున్న ఎస్సై చల్ల రాజు

టేకుమట్ల : విద్యార్థులు వ్యసనాలకు లోను కావద్దని ఎస్సై చల్ల రాజు కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు కుర్రె ప్రవీన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. గుట్కా, సిగరేట్, గంజాయి, తదితర మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే జీవితంలో ఏమీ సాధించలేరని చెప్పారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసే చదువుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు సదానందం, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఎస్సై చల్ల రాజు

'నవోదయ' సీటు సాధించిన విద్యార్థికి అభినందన

మండల కేంద్రంలోని శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఇరుకుల వినీత్ నవోదయ విద్యాలయలో సీటు సాధించగా ఆయన్ను ఎస్సై చల్ల రాజు, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి రవి శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్ మియాపురం హరీశ్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దడమే శాంతినికేతన్ స్కూల్ ధ్యేయమని చెప్పారు. వినీత్ జనరల్ కోటాలో నవోదయ విద్యాలయలో సీటు సాధించడం అభినందనీయమని చెప్పారు. గత మూడేళ్లుగా స్కూల్ విద్యార్థులు నవోదయ విద్యాలయలో సీట్లు పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

'నో స్కూల్ బ్యాగ్ డే' వేడుక



కాటారం : మండల కేంద్రంలోని జెడ్పీ స్కూల్‌లో శనివారం 'నో స్కూల్ బ్యాగ్ డే' వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు భాషా ప్రావీణ్యతకు సంబంధించిన పద్యాలు, పాటలు, కథలు, కవితలు, సంభాషణలు, తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. క్విజ్, ఉపన్యాస, క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ ద్వారా బాలల వికాసానికి సంబంధించిన ×గంటల బండి¥ సినిమాను చూపించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మీస రాజమల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, షకీల్ ఖాన్, సుజాత, ప్రణీత, సమ్మయ్య, పరంసింగ్, రమేశ్, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

కురిసిన వర్షం.. సాగు పనుల్లో రైతులు

కాటారం : మండలంలో శనివారం వర్షం కురిసింది. ఉదయం నుంచి మబ్బులు నిండుకోగా మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం జల్లులు కురిశాయి. వాతావరణం చల్లబడింది. ప్రజలు ఎండల బారి నుంచి ఊపిరి పీల్చుకున్నారు. రైతులు ఇప్పటికే దుక్కులు దున్ని చేలను సిద్ధం చేసుకోగా వర్షం కురవడంతో విత్తనాలు విత్తుకోవడానికి ఏర్పాట్లు ముమ్మరం చేసుకుంటున్నారు. వర్షం కొనసాగితే మండల రైతులు సాగు పనిలో బిజీ కానున్నారు.

విద్యాశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

ములుగు రూరల్: విద్యాశాఖలో ఉన్న ఖాళీలు ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ మేర్గు మణికంఠ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ క్వాలిటీ కన్వీనర్ బద్దం సుదర్శన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కేజీ టూ పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకాలంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించాలన్నారు. ఎంఈఓ పోస్టుల్లో రెగ్యులర్ అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఎంఈఓలు లేక విద్యావ్యవస్థ పర్యవేక్షన లేక కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు మమాన్‌యాదవ్, శ్రీను, చందు, జశ్వంత్, అఖిల్, వరుణ్, రావణ్, మహేష్, పూర్ణచందర్, సంతోష్, సందీప్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ములుగు : వెంకటాపురం (ఎం) మండలంలోని పాపయ్యపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బోడ రాములు, కేశవాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కావటి భాస్కర్, అనుము రాజేందర్, గొల్లపల్లి రాజకొంరయ్య, ఎలగొండ మొగిలి, తారల రమేశ్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కండువాకప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగులు

మహదేవపూర్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు దుర్గం రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ మాధవికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. దివ్యాంగులు సమస్యలతో సతమతమౌతున్నారని చెప్పారు. పింఛన్ రూ.6 వేలకు పెంచాలని, దివ్యాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా నెలకొల్పాలని, అన్ని జిల్లాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ పోరాట ఫలితంగానే ప్రభుత్వం దివ్యాంగులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తోందంటూ మంద కృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కనీనర్ బెల్లంపల్లి సురేశ్, రాజు, జనగాం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు



విత్తనాల ప్యాకెట్‌ను పరిశీలిస్తున్న ఏఓ మహేశ్

మల్హర్ : రైతులకు నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ముంజ మహేశ్ డీలర్లకు స్పష్టం చేశారు. మండలంలోని కొయ్యూరులోని 'మన గ్రోమోర్, అగ్రోస్ రైతు సేవా' కేంద్రాల్లోని షాపులను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. న్యాణత, ప్రమాణాలను పరీక్షించడానికి విత్తనాల సేకరించి రాజేంద్రనగర్‌లోని పరీక్ష కేంద్రానికి పంపించారు. అనంతరం ఆయన మాట్లాడారు. డీలర్లందరూ విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. విత్తన కంపెనీకి సంబంధించిన సోర్స్ సర్టిఫికేట్ ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. సోర్స్ సర్టిఫికేట్ లేని విత్తనాలు అమ్మినా, అధిక ధరకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తేటతెల్లం చేశారు. రైతులు బిల్లు తీసుకోవడంతోపాటు పంట కాలం పూర్తియ్యే వరకు సంచులతోపాటు భద్రపర్చుకోవాలని సూచించారు.

యూత్, మహిళా కాంగ్రెస్ కమిటీల ఎన్నిక



నూతన కమిటీలను అభినందిస్తున్న నాయకులు

కాటారం : మండలంలోని జాదారావుపేటలో యూత్ కాంగ్రెస్ గ్రామ, మేడిపల్లి మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి వివరాలు వెల్లడించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకట్ల సిరోజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా శశికుమార్, శ్రీనివాస్, గుండ మహేశ్, ఉపాధ్యక్షులుగా కోట రవి, పాషా, దుర్గం బాపు, కార్యదర్శిగా అనుమాల సుమన్, సంయుక్త కార్యదర్శిగా దుర్గం శ్యామ్‌రాజ్, సభ్యులుగా సంతోష్, రవి, మారుతి, మహేందర్, రమేశ్, తిరుపతి, రాజేశ్ ఎన్నికయ్యారు. మహిళా కాంగ్రెస్ మేడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా బీసుల సంజీవ, ఉపాధ్యక్షులుగా రమ, పుష్పలత, కవిత, ప్రధాన కార్యదర్శిగా అంకూస్‌బీ, కార్యదర్శిగా రాజేశ్వరి, సంయుక్త కార్యదర్శిగా సౌజన్య, కోశాధికారిగా మౌనిక, అధికార ప్రతినిధిగా సత్తక్క, ప్రచార కోఆర్డినేటర్‌గా స్వప్న, కార్యవర్గ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు. నూతన కమిటీలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, డీసీసీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, గడవేణ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎయిడ్స్'పై అవగాహన కలిగి ఉండాలి

ములుగు రూరల్: ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ ఫండ్ వర్కర్స్ స్కీం సభ్యుడు తొప్పెట్ల కిషన్ అన్నారు. మండలంలోని అబ్బాపూర్‌లో ఎయిడ్స్‌పై శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని అన్నారు. గర్భిణులకు హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. హెచ్ఐవీ సోకిన తల్లి నుంచి పుట్టబోయే బిడ్డకు ఎయిడ్స్ సోకకుండా కాపాడవచ్చని తెలిపారు. సందేహం ఉండే వెంటనే హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ సురక్ష కేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు తిరుమల, సుజాత, అంగన్‌వాడీ టీచర్ భాగ్య, ఆశా కార్యకర్త కవిత, స్కీం వర్కర్ రాము పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీ



బ్యాగులు సోదా చేస్తున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని టేకులగూడెం గ్రామ శివారులో 163 నంబర్ జాతీయ రహదారిపై పేరూరు ఎస్సై రుద్రారపు హరీశ్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు తెలంగాణా నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి సోదాలు చేశారు. ప్రయాణికులను ప్రశ్నించడంతోపాటు వారి ఆధారాలను పరిశీలించారు. బ్యాగులను సోదాలు చేశారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేసిన పోలీసులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

చిట్యాల : పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తోందని జెడ్పీటీసీ గొర్రె సాగర్ తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గోపాల్‌పూర్, నవాబుపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.1.09 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సాగర్ శనివారం అందజేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పేదల అరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఆర్థిక భారం కాకుండా వైద్యానికి అయ్యే ఖర్చుల్లో కొంత భాగాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయంగా అందిస్తున్నట్లు వివరించారు. పేదలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించడానికి అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు అత్యవసర పరిస్థితుల్లో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దువ్వటి రజిత శ్రీనివాస్, కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్‌రెడ్డి, ఆర్‌బీఎస్ డైరెక్టర్ పిట్ట సురేశ్, నాయకులు కాట్రెవుల కుమార్, పీసరి సురేశ్, ఏరుకొండ రఘు, కసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బొమ్మ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో ముందుకుసాగాలి



పుస్తకాలు అందజేస్తున్న సీఎంఓ కిషన్‌రావు

కాటారం : విద్యార్థులు చదువుల్లో ప్రణాళికతో ముందుకు సాగాలని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ (కేజీబీవీ) చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ (సీఎంఓ) కిషన్‌రావు ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయను శనివారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, హాజరు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధించడంలో మెళకువలు పాటించాలని అధ్యాపకులను ఆదేశించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. సీఎంఓ వెంట ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయులు ఉన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు పంపండి



భీష్మనగర్‌లో పిల్లలతో సీడీపీఓ అవంతి

చిట్యాల : రెండున్నర నుంచి ఆరేళ్ల వరకు వయస్సున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సీడీపీఓ అవంతి కోరారు. మండలంలోని జడల్‌పేట శివారులోని గాంధీనగర్, భీష్మనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై బాలల చేత అక్షరాభ్యాసం చేయించి మాట్లాడారు. వేసవి సెలవులు ముగిశాయని, పాఠశాలలు తెరుచుకున్నాయని చెప్పారు. కొత్తగా పిల్లలను నమోదు చేసుకుంటూ అక్షరాభ్యాసం చేయిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమతుల అహారం అందించి పిల్లలను ఆరోగ్యవంతులుగా చేయడంతోపాటు క్రమశిక్షణతో కూడిన అలవాట్లను నేర్పిస్తారని వివరించారు. ప్రతిఒక్కరూ చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, రమ, ఉపసర్పంచ్ బండారి శ్రీనివాస్, స్కూల్ టీచర్ మంజుల, తదితరులు పాలొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మహదేవపూర్ నుంచి బయల్దేరుతున్న కార్మికులు

మహదేవపూర్ : గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల, మల్టీవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ కన్వీనర్ వేమునూరి రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, మల్టీవర్కర్లు మండల కేంద్రం నుంచి శనివారం బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన పంచాయతీ కార్మికులను సహాయ కార్యదర్శిగా నియమించాలని, జీఓ నంబర్ 60ని రద్దు చేయాలని, కారోబార్లకు కనీస వేతనం రూ.19,500లు ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలని, సఫాయి కార్మికులకు, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.15,500లు వేతనం చెల్లించాలని, మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షుడు ఠాకూర్ కేసర్ సింగ్, నాయకులు వంగల రాజమౌళి, జనగామ సరోజన, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రాజకీయ శిక్షణ తరగతులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్ : ఈనెల 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో ఏఐఎస్ఎఫ్ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి జోసెఫ్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు. పూలే, భగత్‌సింగ్, అంబేద్కర్, పెరియార్, నారాయణగురు వంటి స్ఫూర్తిప్రదాతల జీవిత చరిత్రలను, డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగించి ఆంగ్లేయులకు తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి చరిత్రను వక్రీకరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు పోతుల పవన్, జంపాల పవన్, ఒంటేరు రాజేశ్, గోలి లావణ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో ఏపీఓ పరిశీలన



వల్లెకుంట నర్సరీని పరిశీలిస్తున్న హరీశ్

మల్హర్ : మండలంలోని వల్లెకుంట, కొండంపేట గ్రామాల్లోని నర్సరీలను ఏపీఓ గిరి హరీశ్ శనివారం సందర్శించి పరిశీలించారు. నర్సరీల్లో పిచ్చి, కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ చేసి ఖాళీగా ఉన్న బ్యాగ్‌ల్లో లోకల్ స్టంప్ట్ లేదా లోకల్ విత్తనాలు నాటాలని చెప్పారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నరేశ్, టెక్నికల్ అసిస్టెంట్ రేగ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మీనారాయణ, మహేశ్ ఉన్నారు.